అన్ని సమస్యలను పరిష్కరిస్తా

ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నెహ్రూనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ప్రజల సమస్యలను పరిష్కరించి మల్లాపూర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్, అశోక్ నగర్‌కాలనీలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి బుధవారం ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, వీధి దీపాల ఏర్పాటు నెహ్రూనగర్‌లో కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానా ఏర్పాటు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అశోక్ నగర్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని అశోక్‌నగర్ కాలనీవాసులు శ్రీనివాస్‌రెడ్డి, స్టార్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నేతలు బోదాసు లక్ష్మీ నారాయణ, బుసాని రఘు, కుంటి కృష్ణ, శైలేష్‌రెడ్డి, చిన్నదుర్గయ్య పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మహిళలు ఆర్థికంగా ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఫ్యాషన్ డిజైనింగ్ ఇనిస్టిట్యూట్ సంయుక్తధ్వార్యంలో మూడు నెలల పాటు ఎస్సీ మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న 32 మంది మహిళలకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సర్టిఫికెట్లు, మిషన్లను అందజేశారు. ప్రో ఫ్యాషన్ డైరెక్టర్ ధీరం ఉషాను ఆయన అభినందించారు. నరసింహారెడ్డి, మల్లేష్ కిరణ్‌రెడ్డి, షకీలా, పావనీ, కో ఆర్డినేటర్ సుచిత్రరెడ్డి, ఇందిరా, భాను తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్ శ్రీసహస్ర లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ, నూతన ట్రస్ట్ బోర్డు మెంబర్స్ ప్రమాణ స్వీకారానికి గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరై దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌తో కలిసి ప్రమాణస్వీకారం చేయించారు. కుషాయిగూడ సీఐ ప్రవీణ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కాసం వెంకటహరి, సభ్యులు యార్లగడ్డ దుర్గకుమారి, మల్క రమాదేవి, పరమేశ్వర్‌దాస్, పద్మ, యాదగిరి, మాజీ ఆఫిసియో మెంబర్ సురేష్‌శర్మ, కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని రాజేంద్రనగర్‌లోని కమ్యూనిటీ హాల్‌కు అదనపు భవన నిర్మాణానికి రూ.18.50 లక్షలతో చేపట్టే నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి బుధవారం ప్రారంభించారు. నాచారం, రామంతాపూర్ చెరువులో నుంచి వచ్చే వరద సమస్య పరిష్కారానికి రూ.కోట్ల నిధులతో ఎస్‌ఎన్‌డీపీ నాలాలు నిర్మించి వరద బాధలు తప్పించామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు నాగేందర్, నాగమణి, శ్వేతశ్రీ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రుద్రాల నరసింహ, నరసింహారావు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సహస్రలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



రామంతాపూర్ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ తదితరులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



రేణుకానగర్‌లో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రేణుకానగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో చిన్నపాటి వర్షానికి డ్రైనేజీ పొంగి పొర్లుతోందని, రోడ్లు అధ్వాన్నంగా మారాయని సమస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్పొరేటర్ ప్రేంకుమార్, ఉపేందర్ రెడ్డి, పిట్ల శ్రీనివాస్, జీఎస్‌వీ సతీష్‌కుమార్, రాము యాదవ్, చెన్నారెడ్డి, మహేష్, శివ, రాజు, సూరి, బాలకృష్ణగుప్తా తదితరులు ఉన్నారు.

మంగాపురంకాలనీలో అభివృద్ధి పనులు మరూ

మల్కాజిగిరి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం మంగాపురం కాలనీలోని వరద నీటి కాల్వ నిర్మాణం కోసం రూ.40 లక్షలతో నిర్మించతలపెట్టిన పైపులైన్ నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, పరమేష్, బల్వంత్‌రెడ్డి, రాము, శ్రవణ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, దేవా, కొండల్‌రెడ్డి, రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ షిరిడీనగర్‌లో రూ.20 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యూజీడీ, తాగునీటి పైపులైన్ పనులు పూర్తయిన తర్వాత సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముంపునకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అత్యవసర టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, నాయకులు జీఎస్వీ సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, బాబు, సత్యనారాయణ, సంపత్, రాజు పాల్గొన్నారు.



షిరిడీనగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



మంగాపురం కాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

క్లుప్తంగా...

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: 11కేవీ వివేకానంద నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మైలారం స్వామి ఒక ప్రకటనలో వెల్లడించారు. గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వివేకానందనగర్, శివపురి కాలనీ, ఎన్‌ఐఎన్ కాలనీ, లక్ష్మినగర్, భీంరెడ్డినగర్, ఐఐసిటీ కాలనీ, గ్రీన్‌సిటీ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, న్యూభవానీనగర్, మారుతీనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు బొల్లిగూడెం, రాజలింగం కాలనీ, బాలచిత్తారినగర్, మహాలక్ష్మినగర్, సూరజ్ నగర్, టెలిఫోన్‌నగర్, లక్ష్మారెడ్డి కాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, బీఎల్‌నగర్, ఎస్‌బీఆర్ కాలనీల్లో కరెంటు ఉండదన్నారు.

మరమ్మతుల కారణంగా..

కాప్రా: మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11కేవీ మాణిక్‌సాయినగర్ ఫీడర్, 11కేవీ ఈశ్వరిపురి ఫీడర్ పరిధిలోని మాణిక్ సాయి, మాధవపురి, లేక్‌వ్యూ, ఈశ్వరిపురి, భాస్కర్‌రావునగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, అదేవిధంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సైనిక్‌పురి ఫీడర్ పరిధిలోని సైనిక్‌పురి, వాయుపురి కాలనీలో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

పలు ఫీడర్లలో..

మల్కాజిగిరి: వసంతపురి సబ్‌స్టేషన్ 11 కేవీ సాయిరాం ఫీడర్, బీజేఆర్ నగర్ ఫీడర్ల పరిధిలో మరమ్మతులు జరుగుతాయని మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 5 గంటల వరకు షావాలేస్ ప్రాంతం, ఓల్డ్ పోస్టాఫీస్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు యాదవనగర్, సంజయ్‌నగర్, మధుసూదన్‌నగర్, మారుతీనగర్, గీతానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుదీప్‌రెడ్డి తెలిపారు.

వినాయకనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

వినాయకనగర్ సబ్‌స్టేషన్ 11కేవీ ఆర్‌కేనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చాణుక్యపురి, ఆనంద్‌బాగ్ ప్రాంతాలు, 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్‌కేనగర్, సినీపోలీస్, విష్ణుపురి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ యాదగిరి తెలిపారు.

అభినందనల వెల్లువ



బోడుప్పల్: బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఈటల రాజేందర్‌ను బుధవారం బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాసాల నర్సింగ్‌రావు యాదవ్ కలిశారు. ఆయనకు బొకే అందజేసి అభినందనలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు.

దేశం గణనీయమైన అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్



హబ్సిగూడ: మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఏఎస్‌రావునగర్ గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం హబ్సిగూడలో బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 సంవత్సరాల పాలనలో దేశం గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. ఇంటింటికీ బీజేపీ నినాదంతో 9 సంవత్సరాల పాలనలో చేపట్టిన సుపరిపాలన, పేదల సంక్షేమంపై కరపత్రాలను పంచుతూ ప్రజలకు చేరువవుతోందన్నారు. ఏఎస్‌రావు నగర్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేని హరీష్, శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మల్కాజిగిరి: బోనాల జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో జాతర నిర్వాహకులు, దేవాలయాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ 16, 17వ తేదీ జరిగే పండగ సందర్భంగా దేవాలయాల వద్ద వలంటీర్లను ఏర్పాటు చేసుకొని పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు. ఫలహారం బండ్ల ఊరేగింపులో సమయపాలన పాటించి, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, శ్రవణ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, డీఐ జగన్నాథ్, ట్రాఫిక్ సీఐ శివశంకర్, పీవో మల్లికార్జున్ పాల్గొన్నారు.

అడ్డుగోడ కట్టడంతో ప్రజలకు ఇబ్బందులు



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్, టీఆర్‌ఎస్ నాయకులు

అల్వాల్: ప్రజా అవసరాలకు ఉపయోగపడే కార్యాలయాలకు రహదారి లేకుండా అడ్డుగోడ కట్టడం ప్రజలకు ఇబ్బందులు కలిగించడమేనని ఇందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అల్వాల్ మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. బుధవారం కార్పొరేటర్ జితేంద్రనాథ్‌తో కలిసి పలువురు టీఆర్‌ఎస్ నాయకులు తహసీల్దార్ నాగమణిని కలిసి స్థానికంగా ఏర్పడ్డ ఇబ్బందులను వివరించారు. ఓల్డ్ అల్వాల్‌లోని గ్రంథాలయం, బాలికల వసతి గృహం, రూ.5 రూపాయల భోజనం, వ్యాయామశాలకు రహదారి లేకుండా ఇటీవల అడ్డుగోడ నిర్మించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్పొరేటర్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలి



మేడిపల్లి: అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌లో పీఎంటీ కాలనీలో రోడ్డు నెంబర్-1లో బుధవారం బీటీరోడ్డు విస్తరణ, శ్రీవెంకటేశ్వర దేవాలయ కమాన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మీ శ్రీధర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణ, నాయకులు బండి సతీష్‌గౌడ్, మోహన్‌రెడ్డి, విజయ్‌కుమార్ గుప్తా, అంబటి నాగేష్, నర్సిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాంబాబు, రాజేష్, సూరిబాబు, ఉమాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భార్యాభర్తల మధ్య గొడవతో భర్త ఆత్మహత్య



వెంకట్‌రెడ్డి

కుషాయిగూడ: భార్యాభర్తల మధ్య తలెత్తిన ఘర్షణ కారణంగా మనస్థాపానికి గురైన భర్త విషం తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ షఫీ కథనం ప్రకారం.. కుషాయిగూడలో నివసించే ములుగు వెంకటరెడ్డి(38)కి శంషాబాద్ చెందిన కళ్యాణి అలియాస్ మౌనికతో 2015లో వివాహం జరిగింది. చర్లపల్లిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డికి ఇద్దరు కూతుర్లు. కాగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో రెండు నెలల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. 2వ తేదీన తన కుటుంబ సభ్యులతో కలిసి కుషాయిగూడలోని అత్తగారింటికి వచ్చింది. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. మనస్థాపానికి గురైన వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యుల ముందే విషం తాగి పడిపోయాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు వెంకట్‌రెడ్డి సోదరి బాతుల రజని ఫిర్యాదు మేరకు అతడి భార్య కళ్యాణి, తల్లి సుజాత, తండ్రి మోహన్‌రెడ్డి, కళ్యాణి సోదరి భర్త రాజుపై కేసు నమోదు చేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్



మౌలాలి డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న నందికంటి శ్రీధర్

మౌలాలి: డివిజన్ పరిధిలోని ఆర్‌కేహెచ్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, గీతానగర్ కాలనీల్లో బుధవారం కాలనీ నేస్తం – కాంగ్రెస్ హస్తం కార్యక్రమంలో భాగంగా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నిత్యావసర ధరలు తగ్గాలంటే, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో ఉండాలంటే కాంగ్రెస్ గెలిస్తేనే అమలవుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, వంశీ ముదిరాజ్, అమిద్, ఎల్లం, క్రాంతి, జీవన్‌రెడ్డి, బాలకృష్ణ, సంతోష్ ముదిరాజ్, గఫూర్, కృష్ణగౌడ్, పవన్, రాములు, విట్టల్ ముదిరాజ్, రాజేష్‌గౌడ్, సూర్యప్రకాష్, బుచ్చిబాబు, వేణు, భాగ్యరాణి, ఆశ, నిర్మల, మాధవి, సుధ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరీక్షలు



మల్లాపూర్: నాచారం సాధన మానసిక దివ్యాంగుల సంస్థలో రోట్రాక్ట్ సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఆధ్వర్యంలో ×మా ఈఎన్‌టీ× ఆస్పత్రి సౌజన్యంతో దివ్యాంగ విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు, వినికిడి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఇయర్ డ్రాప్స్ అందజేశారు. సాధన మానసిక దివ్యాంగుల పాఠశాల సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ సురేఖారెడ్డి, సోనా, ప్రజ్ఞాజైన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొంతు రామ్మోహన్ జన్మదిన వేడుకలు



ఉప్పల్: నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జన్మదిన వేడుకలను ఉప్పల్‌లో మినీ శిల్పారామం కమిటీ హాల్‌లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న, పార్టీ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం కేక్‌కట్ చేశారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర్‌రావు, మేకల హనుమంతరెడ్డి, ఆకుల మహేందర్, కొండల్‌రెడ్డి, జగన్, బాలేందర్ పాల్గొన్నారు.

దోషం పేరు చెప్పి నగలతో పరార్


ఉప్పల్: దృష్టిమరల్చి బంగారు నగలను మాయం చేసిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉప్పల్ ఆదర్శనగర్ జర్నలిస్టు కాలనీలో రోడ్ నంబర్-1లో నివాసముండే కాసారపు అనంతలక్ష్మీ(65) టార్గెట్ చేస్తూ బుధవారం ఇంట్లోకి ఇద్దరు సాధువులు వచ్చారు. ఇంట్లో దోషముందని వదిలించుకోవాలన్నారు. మనువడు విష్ణువర్ధన్(23) మానసిక పరిస్థితి బాగు కోసం ఏమి చేయాలని ఆమె అడిగింది. పళ్లెంలో బియ్యం పోసి పసుపు, కుంకుమ వేయాలని నగలను తీసి మూటకట్టి బియ్యంలో పెట్టి దేవుడిగదిలో ఉంచి స్నానం చేసి రావాల్సిందిగా చెప్పారు. ఇంతలోనే నగల మూటతో పారిపోయారు. వెంటనే బాధితులు ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శుభాకాంక్షలు



అల్వాల్: ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు గోపు రమణారెడ్డి, డాక్టర్ సత్యనారాయణబాబు, ధనలక్ష్మీ, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ సుభాష్‌నాయక్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్‌నాయక్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.